వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 16 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## అద్వానీ రికార్డు బ్రేక్

- అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

న్యూఢిల్లీ,

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి -మిగతా 3 లో

# రెండేళ్లు బయట చదివితే లోకల్ కాదా!

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- పదేళ్లు స్టేట్ లో ఉండి... రెండేళ్లు బయటకు వెళ్తే అన్యులా
- తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ
- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,

తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.


-మిగతా 3 లో






## అమెరికాకు భారత్ కౌంటర్

- రష్యా నుంచి దిగుమతులను మీరెందుకు ఆపలేదు..




న్యూఢిల్లీ,

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయకపోవడంపై అమెరికా, ఐరోపా దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. యుద్ధంలో ఉక్రెయిన్ పౌరుల ప్రాణాలు పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని అమెరికా విమర్శిస్తోంది. అయితే అమెరికా, ఐరోపా దేశాలు తనను టార్గెట్ చేసుకోవడంపై భారత్ మండిపడింది.ఆయా దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. అణు పరిశ్రమకు అవసరమైన యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను, విద్యుత్ వాహనాలు, ఎరువుల తయారీకి అవసరమైన పలేడియంను రష్యా నుంచి అమెరికా ఎందుకు దిగుమతి చేసుకుంటోందని ప్రశ్నించింది.

-మిగతా 3 లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు



- తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ

న్యూఢిల్లీ,-

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో -మిగతా 3 లో



## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

డెహ్రాడూన్

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20–25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. -మిగతా 3 లో

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్



- కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
- ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. -మిగతా 3 లో

## నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

- బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన
- గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ
- మంత్రి వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ వెల్లడి

న్యూఢిల్లీ,

పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి -మిగతా 3 లో

## ఇవిఎంల పై విశ్వసనీయత పోయింది

- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్ రాష్ట్ర తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్



న్యూఢిల్లీ,

భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం -మిగతా 3 లో

## రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే



- ఇండియా కూటమి పార్టీల మద్దతు

న్యూఢిల్లీ,

భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించింది. అయితే రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు -మిగతా 3 లో

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం



- చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
- ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మేడ్చల్,

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని -మిగతా 3 లో

# నిజమైన భారతీయులెవరో చెప్పేదిజడ్జీలు కాదు



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

చైనా మన భూభాగాన్ని ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సోమవారం సుప్రీంకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే. నిజమైన భారతీయులు అలా మాట్లాడరు అని కోర్టు ఆ కేసులో పేర్కొన్నది. కోర్టు చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో అడిగిన ఓ ప్రశ్నకు ఆమె బదులిస్తూ రాహుల్‌ను సమర్థించారు. ప్రశ్నలు వేయడం, ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్ష నేత విధి అని ఆమె అన్నారు. నిజమైన భారతీయులు కాదా అన్న స్టేట్మెంట్‌పై మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థ పట్ల పూర్తి గౌరవం ఉందని, కానీ నిజమైన భారతీయుడిని తేల్చేది జడ్జీలు కాదు అని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ సైన్యాన్ని, సైనికులను ఎల్లప్పుడూ గౌరవించారని ఆమె పేర్కొన్నారు.నిజమైన భారతీయుడు ఎవరన్న దానికి నిర్వచనం ఎవరు ఇస్తారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ప్రశ్నలు వేస్తే సమాధానం ఇవ్వడం లేదని, కానీ పార్లమెంట్ బయట మాట్లాడితే జాతివ్యరేకులమని ముద్ర వేస్తున్నట్లు ఆరోపించారు. ఇలాంటి సందర్భంలో నిజమైన భారతీయుడికి నిర్వచనం ఎవరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మేం నిజమైన భారతీయులమని, అందుకే దేశం తరపున ప్రశ్నలు వేస్తున్నామన్నారు.

# కాలిఫోర్నియాలో కార్చిచ్చు.. 65 వేల ఎకరాల్లో మంటలు



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

అమెరికా లోని సెంట్రల్ కాలిఫోర్నియా లో భారీ కార్చిచ్చు సంభవించింది. గత శుక్రవారం మొదలైన ఈ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. కార్చిర్చు కారణంగా దట్టమైన పొగలు అలుముకుని గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 'గిఫోర్డ్ ఫైర్ ' గా పేర్కొనే ఈ కార్చిచ్చు ప్రస్తుతం 65 వేల ఎకరాలకు పైగా విస్తరించింది.భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. లాస్ ఏంజిల్స్, వెంచురా, కార్న్ వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసితులతో పాటు పొరుగునున్న లాస్ వెగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గాలినాణ్యత క్షీణిస్తుండటంతో పలు సూచనలు జారీ చేశారు. ప్రభావం ఎక్కువగా ఉండే సమీప ప్రాంతాల్లోని వారిని తరలిస్తున్నారు.మరోవైపు మంటలను అదుపు చేసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటికి 3 శాతం మంటలను మాత్రమే అదుపులోకి తీసుకురాగలిగామని అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితుల కారణంగా అడ్డంకులు తప్పడం లేదన్నారు. మంటలవల్ల చుట్టుపక్కల రహదారులను కూడా అధికారులు మూసేశారు. దాంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రానున్న రోజుల్లో వాతావరణం మరింత వేడెక్కనుందని, పరిస్థితులు మరింత తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

# చైనాలో చికున్‌గునియా వైరస్.. ఏడు వేల కేసులు నమోదు



**బీజింగ్ , -ప్రజా స్వేచ్ఛ**

చైనాలో చికున్‌గునియా వైరస్ కేసులు నమోదు అవుతున్నాయి. గువాంగ్‌డాంగ్ ప్రావిన్సులో జూలై నుంచి సుమారు ఏడువేల కేసులు రికార్డు అయ్యాయి. దీంతో చైనీస్ అధికారులు.. కోవిడ్19 మహమ్మారి తరహాలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఫోషన్ సిటీలో అధిక సంఖ్యలో చికున్‌గునియా పేషెంట్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ రోగుల బెడ్లకు దోమతెరలను ఏర్పాటు చేశారు. పరీక్షలో నెగటివ్ వచ్చిన తర్వాత వాళ్లను డిశ్చార్జ్ చేయనున్నారు. లేదంటే కనీసం వారం రోజుల పాటు ఆస్పత్రిలో స్టే చేయాల్సి ఉంటుంది.ఇన్‌ఫెక్షన్ సోకిన దోమ కాటు వల్ల చికున్‌గునియా వైరస్ వ్యాపిస్తుంది. ఈ వైరస్ వల్ల జ్వరం, తీవ్ర నొప్పులు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఆ నొప్పులు ఏళ్ల పాటు ఉంటాయి. నిజానికి చైనాలో చికున్‌గునియా కేసులు తక్కువే, కానీ దక్షిణాసియాతో పాటు ఆఫ్రికా దేశాల్లో చికున్‌గునియా కేసులు ఎక్కువ. తాజాగా ఫోషన్ సిటీతో పాటు మరో 12 సిటీల్లో ఇన్‌ఫెక్షన్లు నమోదు అయ్యాయి. ఫోషన్ వెళ్లివచ్చిన హాంగ్‌కాంగ్ పిల్లోడికి వైరస్ సోకినట్లు ఆ దేశం చెప్పింది. చికున్‌గునియా కేసుల్లో 95 శాతం రోగులకు స్వల్ప స్థాయి లక్షణాలు నమోదు అయ్యాయి. వారం రోజుల్లో వాళ్లు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. చైనాలో చికున్‌గునియా కేసులు వ్యాప్తి కావడంతో.. అమెరికా తమ ప్రయాణికులకు హెచ్చరిక జారీ చేసింది. చైనా టూరులో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జ్వరం, కీళ్ల నొప్పులు, ర్యాషెస్ వచ్చిన వాళ్లు తక్షణమే ఆస్పత్రికి వెళ్లాలని అధికారులు పేర్కొన్నారు.

# టెస్లా సెకెండ్ షోరూం ప్రారంభానికి రంగం సిద్ధం..

**-ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం**
**-11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం**

**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది. ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు-తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా



కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

# సభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని వినియోగిస్తున్నారు..

**-అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు**
**-గందరగోళం మధ్య తొలుత వాయిదా**
**-అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే**



**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**

రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు

# రూ.500 నోట్లను వెనక్కి తీసుకోబోతున్నారా..?

## రాజ్యసభలో కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి..!

**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**


ఇటీవల దేశంలో ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.500 నోట్లను వెనక్కి తీసుకోబోతున్నారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇదే అంశంపై రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కీలక వివరాలు వెల్లడించారు. రూ.500 నోట్లను రద్దు చేసే ఆలోచన ఏమీ లేదని తెలిపారు. రూ.100, రూ.200తో పాటు రూ.500 నోట్లు ఏటీఎంలలో అందుబాటులో ఉంటాయన్నారు. ఏటీఎంల ద్వారా రూ.100, రూ.200 నోట్ల డినామినేషన్‌కు సంబంధించి ఇటీవల పేరుతో ఏప్రిల్ 28న సర్క్యులర్ జారీ చేసినట్లుగా ఆర్‌బీఐ ప్రభుత్వానికి తెలిపిందని తెలిపారు. దీని కింద అన్ని బ్యాంకులు, వైట్ టేబుల్ ఏటీఎం ఆపరేటర్స్ తమ ఏటీఎంలలో రూ.100,



రూ.200 డినామినేషన్ న ఓట్లను క్రమం తప్పకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.రాజ్యసభలో లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఆర్‌బీఐ నిర్దేశించిన లక్ష్యం ప్రకారం.. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి అన్ని ఏటీఎంలలో 75శాతం రూ.100 లేదంటే రూ.200 డినామినేషన్ బ్యాంక్ నోట్స్ కనీసం ఒక క్యాసెట్ అందుబాటులో ఉంచుతాయన్నారు. 2026 మార్చి 31 నాటికి 90శాతం ఏటీఎంలలో రూ.100, రూ.200 డినామినేషన్ నోట్స్ క్యాసెట్ కనీసం డిస్ట్రిబ్యూట్ చేస్తాయన్నారు. మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 2020 నుంచి మార్చి 2025 వరకు.. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో 76 కేసులను గుర్తించిందని.. వాటి నుంచి సెబీకి రూ.949.43కోట్లు రీఫండ్ (జరిమానా)గా అందిందని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ తొమ్మిది కేసులను గుర్తించిందని, ప్రధానంగా మల్టీ-లెవల్ మార్కెటింగ్ స్కామ్‌లకు సంబంధించినవి చెప్పారు. జనవరి 1, 2020 నుంచి జూలై 30, 2025 వరకు పెట్టుబడి మోసానికి సంబంధించిన మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 నిబంధనల

# వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికలు

**-మొహ్మద్ యూనస్**



**ఢాకా--ప్రజా స్వేచ్ఛ**

బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. దేశ సార్వత్రిక ఎన్నికలు వచ్చ ఏడాది ఫిబ్రవరిలో జరుగుతాయన్నారు. దేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో యూనస్ మాట్లాడుతూ తాత్కాలిక ప్రభుత్వం తరఫున చీఫ్ ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాయనున్నట్లు తెలిపారు. రాబోయే రంజాన్ కంటే ముందుగానే అంటే 2026 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరనున్నట్లు తెలిపారు. జులై 2024 తిరుగుబాటు తర్వాత షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం పతనమైన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తిరుగుబాటు చేయడంతో చివరకు హసీనా ప్రభుత్వం ఆగస్టు 2024న పడిపోగా.. ఆమె భారత్‌కు చేరుకుంది. ఆ తర్వాత యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. గత కొన్ని నెలలుగా బంగ్లాదేశ్‌లోని రాజకీయ పార్టీలు తాజా సార్వత్రిక ఎన్నికలను డిమాండ్ చేస్తున్నాయి.గతంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఏప్రిల్ 2026లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఖలీదా జియా పార్టీ బీఎన్‌పీతో పాటు ఇతర పార్టీలు డిసెంబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఖలీదా జియా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మే 28న ఢాకాలో భారీ ర్యాలీ నిర్వహించి డిసెంబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది. జూలైలో తిరుగుబాటు చేసిన నాయకుల నుంచి ఏర్పడిన కొత్త రాజకీయ పార్టీ నేషనల్ సిటిజన్ పార్టీ సైతం సంస్కరణలు పూర్తయిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని పట్టుబడుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి జాతీయ ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ గతంలో వ్యాఖ్యానించారు.

# రెండేళ్లు బయట చదివితే లోకల్ కాదా.!

(మొదటి తరువాయి)

రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రపభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

(మొదటి తరువాయి)

ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం.

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు- తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామీకి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామీతో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్-టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి టెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు- చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి.

అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

(మొదటి తరువాయి)

ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు

తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమిషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమిషన్లు. రాష్ట్ర మంతా కమిషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.

# ఈవిఎంల పై విశ్వసనీయత పోయింది

(మొదటి తరువాయి)

అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు-తొలగించేటటువంటి ప్రక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పోవద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

# అద్వానీ రికార్డు బ్రేక్

(మొదటి తరువాయి)

కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. మొత్తంగా అమిత్ షా అత్యధిక కాలం హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పాలరు.

# అమెరికాకు భారత్ కౌంటర్

(మొదటి తరువాయి)

రష్యా నుంచి మీరు దిగుమతులు చేసుకుంటే ఒప్పు, మేం దిగుమతులు చేసుకుంటే తప్పా అని నిలదీసింది. ఉక్రెయిన్ ఘర్షణ అనంతరం-అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని భారత విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. తమ దేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

(మొదటి తరువాయి)

ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు- స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ- మెయిటీ- కమ్యూనిటీ-, మైనారిటీ- కుకి-జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

# నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

(మొదటి తరువాయి)

రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

(మొదటి తరువాయి)

అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు.

# ఇచ్చిన హామీలుఅమలుచేస్తున్నాం

(మొదటి తరువాయి)

ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ-హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ-లు ఏర్పాటు- చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మర్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి.

# 17 వేల కోట్ల రుణ మోసం..
# ఈడీ ముందు విచారణకు హాజరైన అనిల్ అంబానీ

**న్యూఢిల్లీ,** -ప్రజా స్వేచ్ఛ

ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ ఈడీ విచారణకు హాజరయ్యారు. రూ.17 వేల కోట్ల విలువైన రుణ మోసానికి సంబంధించిన కేసులో 5న విచారణకు రావాలంటూ ఈ నెల 1న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చోటా అంబానీకి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం న్యూఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో ఈడీ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో అనిల్ అంబానీ వాంగ్మూలాన్ని ఈడీ నమోదు చేయనుంది.గత వారం రిలయన్స్ గ్రూప్‌తో సంబంధం ఉన్న 50 కంపెనీలు, 25 మంది వ్యక్తులకు చెందిన ముంబైలోని దాదాపు 35 చోట్ల ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాఖలు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ చర్యలు చేపట్టింది.కాగా, బ్యాంకులకు రుణాల ఎగవేత కేసుల్లో అనిల్ అంబానీకి ఈడీ ఉచ్చు బిగుస్తోంది. రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసులో లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసింది. తాజాగా అనిల్



అంబానీ కంపెనీలకు రుణాలు ఇచ్చిన బ్యాంకులకు ఈడీ లేఖ రాసింది.రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్‌కు రుణాలు ఇచ్చిన 12-13 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులకు ఈడీ తాజాగా లేఖలు రాసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో, పంజాబ్, సింద్ బ్యాంక్‌ల నుంచి రుణాల ఎగవేతకు సంబంధించిన వివరాలను తమకు ఇవ్వాలని కోరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈ రుణాలకు సంబంధించి కొంత మంది బ్యాంకు అధికారులను కూడా ఈడీ పశ్నించే అవకాశం ఉందని తెలిసింది. కాగా, 2017 నుంచి 2019 వరకు ఎస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3 వేల కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. గ్రూపు కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంక్ ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు గుర్తించారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ ఆ మరుసటి ఏడాదికిగాను రూ.8,670 కోట్లకు పెరిగింది.

# తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం
## (నేడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి)



తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు-నిధులు -నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్. 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జయశంకర్ జన్మించారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల వీరు తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. బెనారస్ యూనివర్శిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే నాయకుడిగా ఎదిగిన వీరు 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనని ఎండగట్టిన ధీశాలి. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. "మా వనరులు మాకు ఉన్నాయి, మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి" అని నొక్కి వక్కాణించారు. "యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి" అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం. నిజాం నవాబు కాలంలో ఇక్కడ గొలుసు చెరువులు ఉండేవి. కావాలని వాటిని నాశనం చేసారు. తెలంగాణ వస్తే ఈ చెరువులను పునరుద్ధరించాలి అని పలు సమావేశాల్లో చెప్పారు. 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటయ్యాక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సరి అయిన నాయకుడిగా కేసీఆర్‌ను గుర్తించి, పార్టీలకి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అతీతంగా ముందుకు వెళ్ళాలని కోరిన వ్యక్తి జయశంకర్ సార్ మాత్రమే. 2009 నవంబరు 29న కేసీఆర్ ఆమరణ దీక్ష, 2009 డిసెంబర్ 4న శ్రీకాంతాచారి ఆత్మాహుతి ఈ ప్రాంత ప్రజలను కలచి వేసింది. ఉద్యమం వైపు పరుగులు పెట్టించింది. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు. పల్లె, పట్టణాలను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారు. తెలంగాణ మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకుపోయారు. 'పుట్టుక నీది, చావు నీది, బ్రతుకు అంతా దేశానిది' అని చెప్పిన కాళోజీ మాటను నిజం చేసి, 'బతుకు అంతా తెలంగాణది' అని చెప్పారు. 'తెలంగాణ రాష్ట్రం రావాలి, అప్పుడే నేను మరణిస్తా' అని చెప్పిన త్యాగశీలి వీరు. అమరుల త్యాగాలు, బలిదానాలు, ఉద్యమ భావాలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జూన్ 2, 2014 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవాలని 2014 మార్చి 4న ప్రకటించింది. తర్వాత భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్రాన్ని చూడకుండానే జయశంకర్ సార్ గొంతు క్యాన్సర్‌తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసింది. విద్యారంగంలో ప్రతి ఏటా జూన్‌లో జరిగే బడి పండుగకు 'జయశంకర్ బడిబాట' అని నామకరణం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరు పెట్టడం అభినందనీయం. ఆగస్టు 6న రాష్ట్ర వ్యాప్తంగా వారి జయంతి నిర్వహించుకోవడం మనందరి బాధ్యత. వారి కాంస్య విగ్రహాలని అన్ని జిల్లాల్లో, మండలాల్లో ఏర్పాటు చేయాలి.

# పంద్రాగస్టు తర్వాత అసెంబ్లీ సమావేశాలు!

- మాగంటి గోపినాథ్‌కు సంతాపం
- 'కాళేశ్వరం' నివేదికపై చర్చ, చర్చలే ప్రధాన చర్చనీయాంశం

-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా వర్షాకాల సమావేశాలను నిర్వహించాల్సి ఉంది. పంద్రాగస్టు తర్వాత ఎప్పుడైనా అసెంబ్లీ, మండలి భేటి జరగనుంది. ఇందుకోసం ప్రభుత్వంలో సమాలోచనలు సాగుతున్నాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి జి ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అసెంబ్లీ కార్యదర్శి సిహెచ్.నరసింహచార్యులు మధ్య అసెంబ్లీ సమావేశాల విషయంలో చర్చలు సాగుతున్నట్టు తెలిసింది. వర్షాకాల సమావేశాలకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ అవసరాలు, భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించి మండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి తరచూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోలీసు అధికారులతోనూ మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. ఇదిలావుండగా జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఇటీవల మరణించిన నేపథ్యంలో సంతాప తీర్మానం పెట్టనున్నారు. తొలి రోజు సంతాపం తర్వాత సభ వాయిదా పడనుంది. అనంతరం ప్రధానంగా కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీ, మండలిలో చర్చకు పెట్టాలని సర్కారు భావిస్తున్నది.

పంద్రాగస్టు తర్వాత జరిగే ఈ సమావేశాలు మొత్తం వారం రోజులలోపే ఉంటాయని సమాచారం. ఈనెల మూడో వారంలో అసెంబ్లీ భేటీ ఉండొచ్చని శాసనసభవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు నిర్వహించే అవకాశాలు లేకపోలేదు. ఈనెల 18న సమావేశాలు ప్రారంభించనున్నట్టు తెలిసింది. సభా సలహామండలి(బీఏసీ) నిర్ణయం మేరకు సభ ఎన్నిరోజులు నడపాలనే విషయమై స్పష్టత రానుంది. రెండు, మూడు రోజుల్లో ఈ విషయం తేలనుంది.

# కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ కుట్రలను సాగనీయం భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్

-ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి





కాళేశ్వరంతో తెలంగాణను పచ్చని మాగాని చేసిన ఘనత కేసీఆర్ ది రేవంత్ పాలనలో ఒక్క ప్రాజెక్ట్ కట్టలేదు తెలంగాణను అభివృద్ధి చేసిందే కేసీఆర్ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆగం ఆగంభారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజంబీఆర్ఎస్ పై కక్ష్యసాధింపు చర్యలకు కాంగ్రెస్ సర్కార్ దిగిందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలోధ్వజమెత్తారు కుట్ర పూరితంగా కేసీఆర్ ను బద్నాం చేయాలని, అందులో భాగంగానే కాళేశ్వరం పేరిట రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు.అభివృద్ధి చేయలేక,ప్రాజెక్ట్ లు కట్టలేక కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరంపై కమిషన్ రిపోర్ట్ అని చేస్తున్న కుట్రలను సాగనియమన్నారు. కేసీఆర్ తెలంగాణ కోసం అహర్నిషలు పని చేసిన గోప్ప వ్యక్తిగా కొనియాడారు.సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్న కాలం నుంచి దేశంలో అత్యధికంగా వరి దిగుబడి వచ్చేస్థాయికి తీసుకువెళ్లినందుకా కేసీఆర్ ను బద్నాం చేసేదని ప్రశ్నించారు.రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు బంధు పథకాన్ని తీసుకువచ్చి,అన్నదాతకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రైతన్నల సంక్షేమమే ధ్వేయంగా పని చేసిన ఘనత నాటి భారాస సర్కార్ దని వెల్లడించారు.రైతులకు రుణమాఫీ సరిగా చేయలేదని, రైతు బంధు ఎగ్గొట్టారని,అవన్నీ ప్రజలు నిలదీస్తారని తెలిసి,ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని రవీందర్ యాదవ్ వెల్లడించారు.కేసీఆర్ పై చేస్తున్న కుట్రలు మానుకోకపోతేకాంగ్రెస్ పార్టీని ప్రజలే గద్దె దించుతారని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో బంపర్ మెజార్టీలతో భారాస విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# మండల దివస్ కార్యక్రమాన్ని వాడవాడలా జరుపుకోవాలి

-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

శేరి లింగంపల్లి ప్రతినిధి -ప్రజా స్వేచ్ఛ



బీసీల హక్కుల కోసం వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన బిపి మండల్ చైర్మన్ గా మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం అప్పటి ప్రభుత్వానికి 40 సిఫారసులు చేయడం జరిగింది. వాటిలో కొన్నింటిని మాత్రమే ప్రభుత్వం అమలు చేసింది.నాడు మన అభివృద్ధి కోసం వెనుకబడిన తరగతుల కలలు నిజం చేయడం కోసం బీపీ మండల్ చాలా కృషి చేశారు.వారి కమిషన్ సిఫారసులను కొన్నింటిని మాత్రమే ప్రభుత్వం ఆగస్టు 7వ తేదీన అమలుపరిచింది.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారి కోసం బీపీ మండల్ చేసిన కృషిని మనందరం గుర్తుంచుకొని వారిని స్మరించుకొని ఆగస్టు ఏడవ తేదీ నుండి వారి జన్మదిన రోజు వరకు మండల దివస్ ను వాడవాడలా వీధి వీధినా ప్రతి బీసీ బిడ్డ పాల్గొని పండగల జరుపుకోవాలని అన్నారు.బీసీ నాయకులు ముందడుగు వేస్తూ ప్రజలను బలోపేతం చేస్తూ ప్రజలకు మనకు రావాల్సిన హక్కులను కావలసిన స్వేచ్ఛను అన్ని రంగాలలో ఆర్థిక శ్రామిక విద్యా వైద్య రంగాలలో సాధించుకోవాలని దీనికి పరిపూర్ణంగా బీపీ మండల్ సిఫారసులన్నింటిని అమలు చేస్తే సరిపోతుందని వాటికోసం మనం కృషి చేయాలని అందరం ఐక్యం కావాలని వచ్చే స్థానిక ఎలక్షన్లలో బీసీలకు వార్డ్ మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొరేటర్ కౌన్సిలర్లుగా ఎమ్మెల్యే ఎంపీల్లో రిజర్వేషన్ కల్పించాలి బీసీల వాటా అన్ని రంగాలలో మేం ఎంతో మాకు అంత వచ్చేదాకా ఒక పోరాటం సల్పాలని అన్నారు.మండల్ దివస్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా వాడవాడల అద్భుతంగా నిర్వహిస్తూ బీసీల ఐక్యమత్యాన్ని ఔన్నత్యాన్ని చాటాలని అన్నారు.

# ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మీరు చేసిన సేవలు అమోఘం

-ఆరోగ్య విస్తరణ అధికారిగా పదోన్నతి పై వెళుతున్నా బొగ ప్రకాష్



బొగ ప్రకాష్
శ్రమశక్తి,శ్రామిక శక్తి అవార్డు గ్రహీత

ప్రజా స్వేచ్ఛ ఉప్పల్ ప్రతినిధి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది,అందులో భాగంగానే నేడు ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో దాదాపు రెండు దశాబ్దాల కాలం పాటు సుదీర్ఘ మైన ఆరోగ్య సేవలు అందించి ఆరోగ్య విస్తరణ అధికారి (He□lth Extention Officer) గా పదోన్నతి పై వెళుతున్న బొగ ప్రకాష్ ని పలువురు వైద్య సిబ్బంది అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడుతూ ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి ఒక్కరూ తమతో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ముఖ్యంగా కరోనా సమయంలో అందించిన సేవలు ఉప్పల్ ప్రజలు మరచి పోలేరు అని ఆయన చేసిన సేవలకు గాను ప్రభుత్వం శ్రమశక్తి,శ్రామిక శక్తి అవార్డు లు మరియు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు సేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారని పలువురు వైద్య సిబ్బంది ప్రకాష్ ని ప్రశంసించారు.

# పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

– కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరి లింగంపల్లి ప్రతినిధి -ప్రజా స్వేచ్ఛ

చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి పారిశుధ్య సూపర్ వైజర్లతో కలిసి పి పి ఈ కిట్ల ను పారిశుధ్య సిబ్బందికి అందచేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని,అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్,మాస్కులు, టోపీలు,గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుద్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున వాటినిపారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేయడం జరిగినదని, సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్దితో నిర్వహించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ సిబ్బందికి సూచించారుఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సూపర్ వైజర్ లు కనకరాజు, మహేష్, ఆగమయ్య, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాస పుణ్యోత్సవం తారానగర్ లింగంపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శనములు



శేరిలింగంపల్లి -ప్రజా స్వేచ్ఛ

శ్రావణ మాస పుణ్యోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్, లింగంపల్లి ప్రాంతంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు ఉత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ , బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, స్థానిక సోదర సోదరీమణులతో కలిసి దేవి దర్శనాలు చేసుకున్నారు. రవియాదవ్ మాట్లాడుతూ..శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదాలు మన తారానగర్ ప్రజలందరికీ సమృద్ధిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను, ఈ పుణ్యోత్సవం ద్వారా మన సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, శంకర్, సురేష్, వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను అవసరానికి తగ్గట్టే వాడండి: ఏవో ఉమాపతి

ఎలిగేడు,-ప్రజా స్వేచ్ఛ

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి ఉమాపతి రైతులకు సూచనలు చేశారు. వ్యవసాయ భూమి ఆధారంగా మాత్రమే యూరియా బస్తాలు ఇవ్వాలని, అధికంగా వాడితే పంటలకు హానికరం అవుతుందని తెలిపారు. మండలంలో 2850 బస్తాలు అందుబాటులో ఉండగా, మొదటి దఫా పంపిణీ పూర్తయిందని చెప్పారు. రెండో దఫాలో నానో యూరియాను పిచికారి చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు.

# మూగజీవాలకు వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలి

**-కలెక్టర్ రాహుల్ రాజ్**




**-ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**

మూగజీవాలకు ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, అందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రం, శంకరంపేట మండలం లోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయపనితీరును,పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ, పశువులకు వ్యాక్సినేషన్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని, రైతులు పశువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల నిల్వలు అడిగి తెలుసుకున్నారు. మూగజీవాలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, పశు వైద్య ఆసుపత్రిసిబ్బందిసమయపాలనతో విధులకు హాజరవుతూ సేవలు విస్తృతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటయ్య, పశు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ

**-ఏవో అంజనీదేవి**



**-ప్రజా స్వేచ్ఛ వలిగొండ ( ప్రతినిధి)**

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ 2025-26 వ ఆర్థిక సంవత్సరానికి రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడానికి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మండల వ్యవసాయధికారి అంజనీ దేవి తెలిపారు పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. మండలం కు గాను బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 76,పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 12,రోటోవేటర్స్ 4,సీడ్ కమ్ ఫర్టి డ్రిల్ 1, ట్రాక్టర్ కి సంబదించిన పరికరాలు 3,పవర్ వీడర్ 1,బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్ 1,స్ట్రా బేలర్ 1,బండ్ ఫార్మర్ 1,మొత్తం 101 పరికరాలకు గాను రూ. 906000/- ఐదుఎకరాల పైబడి ఉన్న రైతులకు 40 శాతం, చిన్న, సన్నకారు రైతులకి 50 శాతం సబ్సిడీ పై అందజేయడం జరుగుతుందని. రైతులు దరఖాస్తుతో పాటు భూమి పట్టా పాసుబుక్ జీరాక్స్, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ పరికరాలైతే ఆర్ సి జిరాక్స్. పాస్ ఫోటో జత చేసి 14 వ తేదీ వరకు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు

# ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం




**-ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్ ప్రతినిధి**

నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ,ఉపాధి అవకాశాలు గల సైబర్ సెక్యూరిటీ,ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విమలా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.వివరాలకు సెల్: 7893141797.

# వెలటూరు గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**-ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలి**
**-నాగరాణి ఐసిడిసి సూపర్ వైజర్**

**-ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి**


పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామం లో నాలుగు అంగన్వాడీ సెంటర్స్ లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీసీ సూపర్ వైజర్ నాగరాణి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఐసీడీసీ సూపర్ వైజర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నమని తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆమె చెప్పారు.తల్లి పాలలో ఉన్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలలో ఉండవని స్పష్టం చేశారు. ఏఎన్ఎం తారదేవి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది బాలింతలకు వివరించారు. మంగళవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింతకు పిల్లల వ్యాధుల గురించి కూడా అవగాహన



కల్పించారు.తల్లిపాల ప్రాముఖ్యత బిడ్డకు ఆరు నెలల వరకు, తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని ఆమే తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు యొక్క చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభి స్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు.తల్లి పాలు తల్లిలో ఎప్పుడు అందుబాటులో ఉంటాయి, ఖర్చు ఉండదు అని చెప్పారు. తల్లిపాలు ఇవ్వడం వాల్ల తల్లికి గుండె జబ్బు,రొమ్ము క్యాన్సర్, రాకుండా ఉంటుంది అని తెలియచేశారు ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాధ కరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు.ఆరు నెలల తర్వాత ఇచ్చే అనుబంధ ఆహారం బాలమృతం ప్రాముఖ్యత గుర్చి వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఏఎన్ఎం తారాదేవి,అంగన్ వాడీ టీచర్స్ టి.యాదమ్మ(4వ సెంటర్), జి.పుష్పలత(1వ సెంటర్),వి.సరోజ(2వ సెంటర్),ఎన్.బీరమ్మ(3వ సెంటర),టి.యాదమ్మ(4వ సెంటర్), ఆశా కార్యకర్తలు జి.వసంత, బి.సుగుణ ఈ.ఖాజామ్మ, మమత,తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గద్దర్ సేవలు మరువలేనివి

## : సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జీ కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని(ఆగస్టు 6) పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారనీ, పాటను తూటాగా మార్చిన ప్రజా



యుద్ధ నౌక గద్దర్ అని చెప్పారు. ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవలకు గుర్తింపుగా జూన్ 14న గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు, సినీ ప్రముఖులకు అందించనున్నట్టు తెలిపారు.. ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, ఆయన ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రీరామరక్ష

**మద్దిగట్ల గ్రామంలో ఘనంగా తల్లిపాల వార్షికోత్సవాలు.**



**ప్రజా స్వేచ్ఛ - పెద్దమండడి ప్రతినిధి**

పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో తల్లి పాల వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.తల్లి పాల సంస్కృతినీ రక్షించుకుందాం వీటి పై మనందరి బాధ్యత అనే నినాదంతో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు.పుట్టిన బిడ్డకు వెంటేనే ముర్రపాలు పట్టించాలని,తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతారని అవగాహన కల్పించారు.తొలి గంటలోనే బిడ్డకు ఇచ్చే పాలు టీకాలతో సమానమని అన్నారు.బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని,ఆ తర్వాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని వారు అన్నారు. డబ్బా పాలు వద్దు - తల్లి పాలే ముద్దు అనే నినాదంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రతి సం.ఆగస్టు నుండి 7 వరకు తల్లి పాల వార్షికోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం చిన్న పిల్లలకు బరువు ఎత్తు కొలతలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి,అంగన్వాడి ఉపాధ్యాయురాలు కె.చెన్నమ్మ,బాలమన్నెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజు,అంగన్వాడి ఆయాలు బి.శైలజ,సరోజ,ఆశ కార్యకర్తలు కళావతి, పద్మ, అరుణ్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు,బాలింతలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా వర్రె వెంకటేశ్వర్లు



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**

రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ గా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ని ట్రూ హెల్పింగ్స్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు గతంలో ఉమ్మడి రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ గా పనిచేసి,మరోసారి అత్యున్నత స్థానంలోకి రావడంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన పోలీస్ కంప్లైంట్ అధారిటీ శాఖ ద్వారా పేద మధ్య తరగతి ప్రతి సామాన్యునికి న్యాయం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన పోలీస్ కంప్లైంట్ అథారిటీ నీ అభినందిస్తూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని ట్రూ హెల్పింగ్ అండ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ సూచించారు.

# ఆరోగ్యం - ఆడబిడ్డ - ఆయుష్షు

**-ప్రజా స్వేచ్ఛ కాకినాడ ప్రతినిధి**




జగ్గంపేట భవిత సెంటర్ లో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీలకు మణికర్ణిక యువజన సంఘము తరుపున తరచుగా సానిటరీ పాడ్స్ ని పంపిణి చెయ్యడం జరుగుతుంది దీనిలో భాగంగానే మంగళవారం వారికి 3 నెలలకు సరిపడగా పాడ్స్ ను మణికర్ణిక టీం సభ్యులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మణికర్ణిక యివజన సంఘ అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష,కార్యదర్శి నార్వ లక్ష్మి,టీం సభ్యులు హైమా,పులిగా దీప్తి తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

# విండోస్ 10 యూజర్లకు మైక్రోసాఫ్ట్ గుడ్‌న్యూస్..

**ఇలా చేస్తే మరో ఏడాది అప్‌డేట్స్..!**




విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఇకపై ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. అయితే, ఇప్పటికప్పుడు యూజర్లు అందరూ భయపడాల్సిన అవసరమేమీ లేదు. సాధారణ ట్రిక్‌తో సంవత్సరం పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందే అవకాశం ఉన్నది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10 యూజర్ల కోసం ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ పేరుతో ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇప్పటికప్పుడు విండోస్ 11 ఆపరేటింగ్ సిస్టమ్‌కి మారకుండా, హార్డ్‌వేర్ సపోర్ట్ చేయని యూజర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోగ్రామ్‌ను తీసుకు వచ్చింది. వినియోగదారులు ఇందులో వినియోగదారులు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందుతారు. అయితే, కొత్త ఫీచర్లు, టెక్ సపోర్ట్ మాత్రం ఉండదు. అయితే, ఈ సేవలను పొందేందుకు యూజర్లు 30 డాలర్లు (రూ. 2500) ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. పీసీ బ్యాకప్ చేసి ఉంటే.. మైక్రోసాఫ్ట్ రివార్డ్ పాయింట్లు ఉంటే ఈ సేవలను మాత్రం ఉచితంగా పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మీరు వాడుతున్న విండోస్ 10 సిస్టమ్ వాడుతున్న అందరికీ మైక్రోసాఫ్ట్ ఉచితంగానే విండోస్ 11 ఉచితంగా ఇన్‌స్టాల్ చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నది. 10 ఓఎస్‌ను కొనసాగించాలనుకునే వారికి ఈఎస్‌యూ తీసుకోవచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 308 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 81వేల పాయింట్లకు దిగువకు పడిపోయింది. ఆటో మినహా చాలారంగాల్లో అమ్మకాలు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,946.43 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,010.49 గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,554.40 పాయింట్లకు పడిపోయింది. చివరకు 308.47 పాయింట్లు తగ్గి 80,710.25 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.20 పాయింట్లు పతనమై.. 24,649.55 వద్ద స్థిరపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస ప్రకటనల నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.అయితే, ఆటో స్టాక్స్ మాత్రం కొంత వరకు నష్టాల నుంచి గట్టెక్కించాయి. ఆటో ఇండెక్స్ 0.4 శాతం పెరగ్గా.. బ్యాంక్, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ, ఫార్మా ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిశాయి. నిఫ్టీలో ఇన్ఫోసిస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్ అత్యధికంగా నష్టపోయాయి. టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, ఎస్‌బీఐ లైఫ్, ట్రెంట్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ లాభపడ్డాయి. రాజీవ్ ఆనంద్‌ను కొత్త సీఈవోగా నియమించడానికి ఆర్‌బీఐ ఆమోదం పొందడంతో ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు పెరిగాయి. పేటీఎం షేర్లు 2శాతం క్షీణించాయి.

# ఆల్ టైమ్ రికార్డ్.. ఒక్కరోజే 70 కోట్ల యూపీఐ లావాదేవీలు!

డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) సరికొత్త మైలురాయిని చేరుకుంది. చరిత్రలో తొలిసారి ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. గత రెండేళ్లలో రోజువారీ లావాదేవీల సంఖ్య రెట్టింపు అయ్యింది. 2023 ఆగస్టులో యూపీఐ రోజుకు దాదాపు 350 మిలియన్ల (35 కోట్ల) లావాదేవీలను నమోదు చేసింది. ఇక గతేడాది ఆగస్టులో దాదాపు 500 మిలియన్ల (50 కోట్ల) లావాదేవీలు జరిగాయి. కాగా, ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో రోజువారీ యూపీఐ లావాదేవీల సగటు 61.3 కోట్లు దాటిపోయింది. వాటి విలువ రూ. 80 వేల కోట్లు. కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం





విశేషం. 2027 నాటికి రోజువారీ యూపీఐ లావాదేవీల సంఖ్య 100 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు.

**రూ. 80 వేల కోట్లకు పెరిగిన విలువ**

2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది జూన్ నాటికి అది 1,750 రెట్లు పెరిగి 61.3 కోట్లకు చేరింది. ఇదే సమయంలో రోజువారీ యూపీఐ లావాదేవీల విలువ రూ. 80 వేల కోట్లు దాటిపోయింది.

# ఓవల్ శతకంలో రోహిత్ పాత్ర.. అతడి సందేశంతో చెలరేగిపోయాను..!

ఇంగ్లండ్ అంటే చాలు భారీ స్కోర్లతో రెచ్చిపోతుంటాడు యశస్వీ జైస్వాల్ . నిరుడు స్వదేశంలో ఇప్పుడు వాళ్ల గడ్డపై ఈ కుర్రాడు ఖతర్నాక్ ఇన్నింగ్స్‌లతో జట్టు విజయాల్లో భాగమయ్యాడు. అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీలో చివరిదైన ఓవల్ టెస్టులో శతకంతో చెలరేగిన యశస్వీ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. అయితే.. రెండో ఇన్నింగ్స్‌లో మాజీ సారథి రోహిత్ శర్మ రహస్య సందేశమే తనను సూపర్ సెంచరీ కొట్టేలా చేసిందని చెప్పాడీ డాషింగ్ బ్యాటర్.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో యశస్వీ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మెరుపు శతకంతో జట్టును ఆదుకున్న అతడు.. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో హిట్‌మ్యాన్ తనకు చెప్పిన సందేశం గురించి వెల్లడించాడు. 'ఓవల్ వికెట్‌పై బ్యాటింగ్ కష్టంగానే తోచింది. కొన్నిసార్లు బంతి అనూహ్యంగా బౌన్స్ అయ్యేది. ఆ సమయంలో




రోహిత్ భాయ్‌ను గ్యాలరీలో ఉండడం చూశాను. అతడు నాకు ఒక మెసేజ్ పంపాడు. 'ఏం కంగారు పడకు. సాధ్యమైనంత వరకూ ఆడుతూ ఉండు' అని ఆ మెసేజ్ సారాంశం. హిట్‌మ్యాన్ పంపిన ఆ సందేశం నా ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింద'ని యశస్వీ తెలిపాడు. మూడోరోజు తాను సానుకూల దృక్పథంతో క్రీజులోకి వచ్చానని చెప్పిన ఈ యంగ్‌స్టర్ ఇంగ్లండ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడంలో విజయవంతం అయ్యానని వివరించాడు. 'ఓవల్‌లో ఇదే చివరి ఇన్నింగ్స్ అని నాకు తెలుసు. అందుకే.. క్రీజులో కుదురుకొని.. రన్స్ రాబట్టాలని మానసికంగా సిద్ధమయ్యాను. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ చూశాక.. ఈ పిచ్‌పై ఎలా ఆడాలని అనేది అర్థమైంది. పాజిటివ్‌గా ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాలనుకున్నా. ఆకాశ్ దీప్..చాలా గొప్పగా ఆడాడు. సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉంది' అని యశస్వీ అన్నాడు.

# అతను లేకపోవడం వల్లే ఓవల్ టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ ఓడిపోయింది

### మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అందుబాటులో లేకపోవడం వల్లే భారత్‌తో ఓవల్ టెస్టులో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయిందని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అభిప్రాయపడ్డాడు. ఆఖరి టెస్టు చివరి రోజున ఇంగ్లండ్ జట్టు తొందరపాటును ప్రదర్శించిందని పేర్కొన్నాడు. మ్యాచ్‌ను గెలిచేందుకు కేవలం 35 పరుగులు మాత్రమే అవసరమని.. చేతిలో ఇంకా నాలుగు వికెట్లు మిగిలే ఉన్నాయని మాజీ కెప్టెన్ తెలిపాడు. భారత్ అద్భుతంగా రాణించి ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2–2 తేడాతో సమం చేసిందని చెప్పాడు. బెన్ స్టోక్స్ జట్టులో ఉండి ఉంటే.. ఇంగ్లండ్ ఈ టెస్టులో గెలిచి ఉండేదని.. ఆల్‌రౌండర్ జట్టులో కీలకపాత్ర పోషిస్తున్నాడని చెప్పాడు. జట్టును మానసికంగా బలంగా ఉండేలా చూస్తాడని చెప్పాడు.ఐదోరోజు ఉదయం తొందరపాటును




ప్రదర్శించిందని.. జట్టు గెలిచేందుకు మంచి భాగస్వామ్యాలను అవసరమని.. దూకుడుగా ఆడే విధానంలో తొందరపాటును ప్రదర్శిస్తారని పేర్కొన్నాడు. హ్యారీ బ్రూక్ అవుట్ కావడంతోనే ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కుప్పకూలడం మొదలైందని తెలిపాడు. రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ భుజం గాయం కారణంగా చివరి టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఫాస్ట్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, బ్రైడాన్ కార్స్‌కు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే.ఈ ఏడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా జరిగే యాషెస్ సిరీస్‌కు భారత్‌తో జరిగే ఉత్కంఠభరితమైన సిరీస్ ఇంగ్లండ్‌కు మంచి సన్నాహకమని వాన్ తెలిపాడు. ఇంగ్లండ్ ఐదు గొప్ప మ్యాచులను ఆడిందని చెప్పాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లండ్‌కు కేవలం పదిమంది ఆటగాళ్లు మాత్రమే ఉన్నారని.. ఓ బౌలర్ ముందుగానే మ్యాచ్‌కు దూరమయ్యాడని, బెన్ స్టోక్స్ కూడా అందుబాటులో లేకుండా పోయాడని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ఆటగాళ్లు అందరూ సంసిద్ధంగా ఉన్నారని తాను భావిస్తున్నానని.. ఆసిస్ పర్యటనకు ముందు బౌలింగ్ లైనప్‌ను సరిదిద్దుకోవాలని.. బెన్ స్టోక్స్ ఫిట్‌గా ఉండాలని.. అతను ఉంటే ఇంగ్లండ్ ఓ జట్టునైనా ఓడించగలదని.. లేకపోతే ఎవరైనా జట్టును ఓడించవచ్చని మాజీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు.

## స్పోర్ట్స్

# ఆసియా కప్‌పై గురి..

**బంగ్లాదేశ్ తాత్కాలిక బృందంలో 25 మంది..!**




బంగ్లాదేశ్ జట్టు ఆసియా కప్ కోసం సన్నాహకాలు షురూ చేసింది. మెగా టోర్నీకి ముందు స్వదేశంలో నెదర్లాండ్స్ తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది బంగ్లా. దాంతో, ఈ సిరీస్‌తో పాటు ఆసియా కప్‌ను దృష్టిలో ఉంచుకొని మంగళవారం సెలెక్టర్లు ప్రిలిమినరీ స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. లిటన్ దాస్ సారథిగా 25 మందితో కూడిన బృందాన్ని ప్రకటించారు. వికెట్ కీపర్ నురుల్, మాజీ కెప్టెన్ శాంటోలకు చోటు దక్కింది.డచ్ జట్టుపై సిరీస్ విజయంతో ఆసియా కప్ పోటీలకు ఆత్మ విశ్వాసంతో వెళ్లాలనుకుంటోంది బంగ్లాదేశ్. ఈ సిరీస్ ముగియడమే ఆలస్యం.. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఆసియా కప్ మొదలవ్వనుంది. 'అందుబాటులో ఉన్న క్రికెటర్లు ఆగస్టు 6లోపు మిర్పూర్‌లోని ఫిట్‌నెస్ క్యాంప్‌లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 15 నుంచి నైపుణ్య శిక్షణ కొనసాగనుంది.ఆగస్టు 20 నాటికి క్యాంప్ సిల్హెట్‌కు తరలిపోనుంది' అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. మూడు టీ20ల సిరీస్ కోసం నెదర్లాండ్స్ జట్టు ఆగస్టు 26న బంగ్లాకు రానుంది. ఆగస్టు 30న మొదటి మ్యాచ్, సెప్టెంబర్ 1న రెండో టీ20, సెప్టెంబర్ 3న మూడో మ్యాచ్ జరుగనున్నాయి.ఆసియా కప్ తాత్కాలిక స్క్వాడ్ : లిటన్ దాస్(కెప్టెన్), తంజిద్ హసన్, నయీం షేక్, సౌమ్యా సర్కార్, మహ్మద్ పర్వేజ్ హొసేన్, తౌహిద్ హృదొయ్, జకీర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, షమీమ్ హొసేన్, నజ్ముల్ హుసేన్ శాంటో, రిషద్ హొసేన్, షక్ మహెదీ హసన్, తన్వీర్ ఇస్లాం, నసుం అహ్మద్, హసన్ మహ్మూద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ షకీబ్, సైఫుద్దీన్, నహిద్ రానా, ముస్తాఫిజుర్, షోరిఫుల్ ఇస్లాం, సయ్యద్ ఖలీద్ అహ్మద్, ఖాజీ నురుల్ హసన్, మహిదుల్ ఇస్లాం, మహ్మద్ సైఫ్ హసన్.



# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నాని హీరోయిన్..

2016లో కృష్ణగాడి వీర ప్రేమ గాద సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది మెహ్రీన్. నాని హీరోగా నటించిన ఈ అమ్మడి మొదటి సినిమాతోనే సూపర్ డూపర్ హిట్ కొట్టింది. అందం, అభినయం పరంగానూ మంచి పేరు తెచ్చుకుంది. మొదటి సినిమాలో ఈ ముద్దుగుమ్మను చూసిన చాలా మంది తెలుగు సినిమా ఇండస్ట్రీకి మరో కాజల్ అగర్వాల్ దొరికేసింది అనుకున్నారు.అందుకు తగ్గట్టుగానే వరుసగా సినిమా అవకాశాలు వచ్చాయి ఈ అందాల తారకు. నాని, శర్వానంద్, వరుణ్ తేజ్, రవితేజ, వెంకటేష్, సాయి ధరమ్ తేజ్, విజయ్ దేవరకొండ, సందీప్ కిషన్, నాగ శౌర్య తదితర క్రేజీ హీరోలతో సినిమాలు చేసింది. సూపర్ హిట్ సినిమాలు కూడా ఖాతాలో పడ్డాయి. ఇంకా అంతా బాగుంటుందనుకున్న తరుణంలో ఈ ముద్దుగుమ్మ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. హరియాణాకు చెందిన ఓ ప్రముఖ రాజకీయ నాయకుడితో ప్రేమలో పడింది మెహ్రీన్. ఇరు పెద్దల అంగీకారంతో నిశ్చితార్థం చేసుకుంది. పెళ్లి ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారు. అయితే ఏమైందో తెలియదు కానీ ఉన్నట్లుండి ఇద్దరూ బ్రేకప్ చెప్పుకున్నారు. పెళ్లి కూడా క్యాన్సిల్ అయిపోయింది.అప్పటివరకు క్రేజీ హీరోయిన్ గా వెలుగొందిన ఈ అందాల తారకు ఒక్కసారిగా సినిమా ఛాన్సులు తగ్గిపోయాయి . మెహ్రీన్ చివరిగా ఎఫ్ 3 సినిమాలో నటించింది. ఇది 2022 మేలో రిలీజైంది. ఆ తర్వాత 2023లో స్పార్క్ అనే ఓ చిన్న సినిమాలో నటించింది. అదే ఏడాది సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ అనే వెబ్ సిరీస్ లోనూ కనిపించింది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఒక కన్నడ సినిమా మాత్రమే ఉంది. ప్రస్తుతం ఈ చిన్నది సోషల్ మీడియాతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా మెహ్రీన్ కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.





# రవితేజ 'మాస్.జాతర' నుంచి ఓలే ఓలే' పాట విడుదల


నటుడు రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. తాజాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ 'ఓలే ఓలే' అనే పాటను విడుదల చేసింది చిత్రయూనిట్. భాస్కర్ యాదవ్ దాసరి సాహిత్యం అందించిన ఈ పాటకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించడంతో పాటు రోహిణి సోరట్‌తో కలిసి పాడారు.

# ఫర్హాన్ అక్తర్ '120 బహదూర్' టీజర్ విడుదల

## చైనాతో వీరోచితంగా పోరాడిన భారత సైనికుల కథ..




బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' (120 Bahadur). 1962లో జరిగిన భారత్-చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ (రాజీ ఫేమ్) దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.



# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'మహావతార్ నరసింహ' ఓటీటీలోకి ఎప్పుడంటే?

ఈ మధ్యకాలంలో అన్ని వయసుల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన చిత్రం 'మహావతార్: నరసింహ'. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ డివోషనల్ వండర్ అంచనాలకు మించి విజయం సాధిస్తూ థియేటర్లలో హవా చూపిస్తోంది. మొదటి రోజు నెమ్మదిగా మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు అందరూ ఎదురుచూస్తున్న ప్రశ్న%ౌ ఈ సినిమా ఎప్పుడు, ఏ ఓటీటీలో వస్తుంది అని? ఇప్పుడు పలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఈ సినిమా డిజిటల్ రైట్స్ కోసం పోటీ పడుతున్నాయి. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం, 'జియో హాట్‌స్టార్' ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్.నిర్మాణ సంస్థతో ఉన్న సంబంధాల కారణంగా ఈ డీల్ కుదిరే అవకాశాలు ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు డిజిటల్ హక్కులు దక్కించుకోవడానికి ఓటీటీ సంస్థలు భారీ మొత్తాలు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. రూ.50 కోట్లకు పైగా ఓటీటీ డీల్ కుదిరే ఛాన్స్ ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. సినిమాను తెలుగు, హిందీతో పాటు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. సాధారణంగా ఏ సినిమా అయినా థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వస్తుంది. అయితే 'మహావతార్: నరసింహ' ప్రస్తుతం ఫుల్ ఆక్యుపెన్సీతో థియేటర్లలో రన్ అవుతున్న నేపథ్యంలో , ఓటీటీ రిలీజ్ సెప్టెంబర్ చివర్లో లేదా అక్టోబర్ మొదట్లో ఉండొచ్చని మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే అధికారిక తేదీ ఇంకా ప్రకటించాల్సి ఉంది.



# ఛీ.. మొటిమలు పోవాలంటే ఆ పని చేయమంటున్న తమన్నా

ఇండస్ట్రీ ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం లేకపోతే మనుగడ కష్టం. దానికోసమే హీరోయిన్లు కడుపు మాడ్చుకొని మరీ కష్టపడుతూ ఉంటారు. అంతేనాముఖంపై ఒక చిన్న మచ్చ కూడా రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇండస్ట్రీలో చాలామంది నేచురల్ పద్ధతిలో కంటే ఎక్కువ స్కిన్ ట్రీట్ మెంట్లతోనే అందాన్ని కొనితెచ్చుకుంటున్నారు. లిప్ ఫిల్లర్లు అని, ప్లాస్టిక్ సర్జరీలు అని అందాలను కొని తెచ్చుకుంటున్నారు. అయితే ఇండస్ట్రీలో చాలా తక్కువమంది నేచురల్ అందంతో మెప్పిస్తున్నారు. అలాంటి హీరోయిన్స్ లో మిల్కి బ్యూటీ తమన్నా ఒకరు.అందం, అభినయం కలబోసిన రూపం తమన్నా. అమ్మడికి మేకప్ అవసరం లేదు. నేచురల్ గానే ఈ ముద్దుగుమ్మ పాలమీగడ లాంటి దేహంతో ముట్టుకుంటే మాసిపోయేలా ఉంటుంది. ఇక మొదటి నుంచి ఈ చిన్నది నేచురల్ గానే తన అందాన్ని కాపాడుకుంటూ వస్తుందట. తాజాగా తమన్నా తన చర్మ సంరక్షణ గురించి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చింది. అంతేకాకుండా ముఖంపై మొటిమలు రాకుండా తనదగ్గర అద్భుతమైన చిట్కా ఉందని కూడా చెప్పుకొచ్చింది. ప్రతి ఒక్కరు హీరోయిన్ లాంటి చర్మ సౌందర్యం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. క్రీములు, పౌడర్లు పూస్తూ ఉంటారు. అయితే మీ ముఖంపై మొటిమలు ఉండి.. అవి అస్సలు పోవడం లేదు అంటే తమన్నా చెప్పిన చిట్కా పాటించండి. వెంటనే ముఖంపై మొటిమలు మాయామైపోతాయని మిల్కి బ్యూటీ చెప్పుకొస్తుంది. అదేంటంటే.. మన నోటిలో ఉండే ఉమ్మును మొటిమల మీద రాసి నిద్రపోతే .. ఉదయం కల్లా ఆ మొటిమలు తగ్గుతాయట. ఛీ.. ఏంటి.. ఉమ్మి రాయాలా.. ?యాక్ అని తీసిపడేయొద్దు. ఆ ఉమ్మిలో ఎన్నో యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు ఉంటాయని తమ్ము బ్యూటీ చెప్పుకొచ్చింది. ' ఉమ్మిలో ఎన్నో యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు ఉంటాయి. దాంతో మొటిమలను నివారించవచ్చు. ముఖ్యంగా ఉదయమే నిద్రలేచిన వెంటనే బ్రష్ కూడా చేయకుండా వచ్చే సలైవాలో యాంటీ బ్యాక్టీరియా ఉంటుంది. అవి మొటిమలతో పోరాడుతుంది. దీని వెనుక సైన్స్ కూడా ఉంది. ఇది మాత్రమే కాదు చర్మ సంరక్షణమీద శ్రద్ధ పెట్టాలి. ఏజ్ ఎక్కువగా కనిపించకుండా ఉండాలంటే 25 ఏళ్ళ నుంచే యాంటీ ఏజింగ్ క్రీములను వాడడం మొదలుపెట్టాలి. అలా చేస్తేనే మన చర్మం పొడిబారకుండా.. వయస్సు పై బడకుండా కనిపిస్తుంది' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తమన్నా చెప్పిన మాటలు నెట్టింట వైరల్ గా మారాయి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492